ప్రచురణార్హమైన

# భారతదేశ సర్వోన్నత న్యాయస్థానము

## సివిల్ అప్పీల్ న్యాయస్థానము

## సివిల్ అప్పీల్ నెం.3828/2017

**మొహిందర్ సింగ్ (మరణించిన వ్యక్తి) అతని వారసులు మరియు ఇతరులు**

**....అప్పీలుదారు(లు)**

**వెర్సస్**

**నారాయణ్ సింగ్ మరియు ఇతరులు**

**....ప్రతివాది(లు)**

## తీర్పు

**గౌరవ న్యాయమూర్తి రస్తోగి.**

1. ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ యాక్ట్, 1957 (ఇకపై దీనిని "1957 చట్టం" గా సూచించబడును) నందలి సెక్షన్ 507(ఎ) ననుసరించి గ్రామీణ ప్రాంతాన్ని పట్టణీకరణ గావిస్తూ ప్రకటన జారీ చేసిన మీదట ఢిల్లీ భూ సంస్కరణల చట్టం, 1954 (ఇకపై దీనిని "1954 చట్టం" గా సూచించబడును) ప్రకారం జారీ చేసిన ప్రొసీడింగులు చెల్లనేరవనీ, కక్షిదారులు తమ వాదనలు / దావాలు తగిన ఫోరం ముందుంచాలనీ, చట్టప్రకారం అన్ని నివేదనలు చేసుకొనే వెసులుబాటు కక్షిదారులకి అందుబాటులో ఉన్నదనీ స్పష్టం చేస్తూ 22.11.2012 నాడు ఢిల్లీ ఉన్నత న్యాయస్థానము వారి డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పు మరియు ఉత్తర్వులకి వ్యతిరేకంగా ఈ తక్షణ (ఇన్స్టంట్) అప్పీలు దాఖలు చేయబడినది.

2. రికార్డు ద్వారా స్పష్టంగా అగుపడే వాస్తవాలు ఏమిటి అనగా, ఢిల్లీలోని సమీపూర్ గ్రామంలోని ఖస్రా నెంబరు 6/19/2 M లో 4 బిగాస్ 18 బిస్వాస్ ఉన్న భూమికి నమోదైన భూమిధర్ అయిన మామన్ సింగ్ దస్తావేదు , తేది: 09.03.1970 ద్వారా భాయ్ రామ్ అనే వ్యక్తికి భూమిని విక్రయించినాడు. ప్రతివాదులు నారాయణ్ సింగ్ మరియు సోమ్ దత్ తేది : 04.05.1989 నాటి దస్తావేదు ద్వారా శ్రీ మామన్ సింగ్ నుండి వరసగా 2 బిగాస్ 18 బిస్వాస్ మరియు 2 బిగాస్ కొనుగోలు చేశారు. తరువాత,

వారు 1954 చట్టము కింద పేరుమార్పిడి (మ్యుటేషన్) కొరకు దరఖాస్తు చేసుకున్నారు మరియు తేది: 31.05.1989 రోజున వారి పేర్లు నమోదు అయినవి(మ్యూటేటెడ్).

3. నాటి రిజిస్టర్డ్ సేల్ డీడ్ తేది 04.05.1989 ప్రతివాదులకు అనుకూలంగా మామన్ సింగ్ రిజిస్టర్ చేయడానికి ముందు, తేది: 31.05.1989 నాడు అప్పేలంట్ల పేర్ల మీద మార్పిడి అయినది అని మరియు అప్పేలంట్లు ఆ భూమిని స్వాదినం చేసుకున్నారు అని అప్పీలు దారులు వాదించినారు. ఆ తర్వాత, ద్వారా తేది: 31.05.1989 నాడు జరిగిన పేరు మార్పిడి ( మ్యుటేషన్ని) ఉత్తర్వుల ద్వారా ప్రతివాదులు అక్రమంగా స్వాధీనం చేసుకున్నారని తెలుపుతూ అప్పీలు దారులు సెక్షన్ 64/1954 ప్రకారము అప్పీల్ దాఖలు చేసినారు. కొన్ని రౌండ్ల వ్యాజ్యముల తరువాత, ఫైనాన్షియల్ కమిషనర్ గారి తేది: 10.02.1995 నాటి ఉత్తరువు ద్వారా ప్రతివాదులకు అనుకూలంగా ఆమోదించిన మ్యుటేషన్ ఉత్తర్వును పక్కనపెట్టి, సెక్షన్ 33/1954 బదిలీ చట్టమునకు విరుద్ధముగా ఉన్నదని పేర్కొంటూ, వివాదాస్పదమైన భూమిని గాంవ్ సభకు అప్పగించవలెనని ఆదేశించారు.

4. 10.02.1995 నాటి "వివాదంలో ఉన్న భూమిని గాంవ్ సభకు అప్పగించాలనే" ఫైనాన్షియల్ కమిషనర్ ఉత్తర్వులోని ఆదేశములను అప్పీలెంట్లు ఏనాడు సవాలు చేయలేదని తెలుపడము సముచితము, అయితే ప్రతివాదులు ఈ ఆదేశాలను ఢిల్లీ హైకోర్టు సింగిల్ జడ్జి ముందు రిట్ పిటిషన్ (సివిల్) నంబర్ 670/1995 ద్వారా సవాలు చేసినారు. ఈ రిట్ పిటిషన్ (సివిల్) నంబర్ 670/1995 ను కొట్టివేస్తు తేది: 14.07.2008 నాడు తీర్పు ఇవ్వడమైనది మరియు ఎల్పిఎ నంబర్ 591/2008 లో ప్రతివాదులు ఈ అంశాన్ని సవాలు చేయడమైనది.

5. వివాదములోని ప్రస్తుత భూమిని పట్టణీకరణ గావిస్తూ ఆ భూమిని 1957 చట్టము పరిధిలోకి తీసుకు వస్తూ 1957 చట్టము నందలి సెక్షన్ 507(ఏ) లో పొందుపరచబడిన అధికారాలను వినియోగిస్తూ తేదీ 23.04.1982 నాటి నోటిఫికేషన్ జారీ చేసిన తర్వాత అట్టి భూమి గ్రామీణ ప్రాంతంగా నిలవదు, అందుచేత 1954 చట్టం వర్తించబడదు మరియు కక్షిదారులు తమ దావాలు/ వైరుధ్యాలను సంబంధిత ఫోరం ముందు ప్రవేశపెట్టాలని దానితో పాటు కక్షిదారులకి చట్టప్రకారం అన్ని నివేదనలు సంబంధిత ఫోరం ముందుంచుకునే వెసులుబాటు అందుబాటులో ఉంటుందనే స్పష్టత పొందుపరుస్తూ వివాద పరిష్కారానికి ఢిల్లీ ఉన్నత న్యాయస్థానము తన పరిశోధనను 22 నవంబరు, 2012 నాటి తీర్పులో నమోదు చేసింది, ఈ అప్పీలులో మా ముందు ఈ విషయమే సవాలు చేయబడినది.

6. ఈ సందర్భంలో, ప్రతివాదులు నారాయణ్ సింగ్ మరియు సోమ్ దత్ తాత్కాలిక నిషేధాజ్ఞ మంజూరు కోసం ఆర్డర్ XXXIX రూల్ 1 & 2 ఆఫ్ సిపిసి 1908 కింద దరఖాస్తుతో పాటు తప్పనిసరి నిషేధాజ్ఞ కోసం సివిల్ దావాను దాఖలు చేసినారు అని గమనించవచ్చును. విషయము తాత్కాలిక నిషేధాజ్ఞల దశలో ఉండగా ఒక స్పెషల్ లీవ్ పిటిషన్ ద్వారా ఈ న్యాయస్థానాన్ని ప్రతివాదులు ఆశ్రయించడం జరిగినది, దీనిని నాలుగు నెలల్లో నిర్ణయించాలని రెవెన్యూ అధికారులను ఆదేశిస్తూ తేది 23.01.1992 రోజున స్పెషల్ పిటిషన్ కొట్టివేయడమైనది. 02.09.1992 నాటి తదుపరి ఉత్తరువుల ప్రకారము అప్పీలుదారులకు భూమిని స్వాదినము చేయాలని సంబందిత యెస్.హెచ్.ఓ (స్టేషన్ హౌస్ ఆఫీసర్) కు ఈ న్యాయస్థానము ఆదేశములు ఇవ్వడమైనది. ఈ కోర్ట్ ఆదేశమూలకు అనుగుణముగా అప్పీల్ దారులు సంబంధిత భూమిని స్వాదినము చేసుకొని యున్నారు.

7. అప్పీలుదారుల తరపు సీనియర్ న్యాయవాది శ్రీ రాకేష్ ద్వివేది వాదనలో ప్రధాన అంశం ఏమిటంటే, అప్పీలుదారులకు ఆ భూమిని స్వాధీనం చేసుకోమని ఈ కోర్టు తేది 02.09.1992 నాడు జారీ చేసిన ఉత్తర్వుతో పాటు, ప్రస్తుత అప్పీలుదారులకు సెక్షన్ 81 కింద ఎస్డిఎం జారీ చేసిన 18.01.1984 నాటి నోటీసు, భూమి అప్పీలుదారుల స్వాధీనంలో ఉన్నదని అని తెలుపుటకు బలం చేకూరుస్తున్నాయి.

8. న్యాయవాది ఇంకా, మామన్ సింగ్ రిజిస్టర్డ్ సేల్ డీడ్ తేది 09.03.1970 ద్వారా భూమిని భాయ్ రామ్ కు ఒకసారి విక్రయించి దానిని స్వాధీనం చేసిన తర్వాత, మరల తదుపరి విక్రయ లావాదేవీలు (సేల్ డీడ్స్ ) చేయటానికి అతడికి (మామన్ సింగ్ కు) ఎలాంటి హక్కు లేదని సమర్పించారు. అది కాకుండా మమన్ సింగ్ అప్పిలంట్లకు భూమిని స్వాధీన పరిచినారు అని రూఢిచేయడమైనది.

9. న్యాయవాది ఇంకనూ 1954 చట్టము మరియు 1957 చట్టాలను సమగ్రంగా పరిశీలించిన తరువాత, పట్టణీకరణ ప్రకటించిన తరువాత కూడా, సెక్షన్ 507 (ఎ) కింద అధిసూచన జారీ చేయడం ద్వారా 1954 చట్టం ప్రకారము పార్టీల హక్కులకు భంగము వాటిల్లదు . 1957 చట్టము, 1954 చట్టముల, యొక్క నిబంధనల ప్రకారం పార్టీలకు గల హక్కును హరించజాలదు. చట్టము సెక్షన్ 507 (ఎ) కింద పట్టణీకరణ అధిసూచన జారీ చేయమని సూచించే 1957 చట్టం కింద 1954 చట్టంలోని అధిసూచనలను నిలిపివేసే ఎలాంటి నిబంధన లేదు. అంతే కాకుండా, 1954 చట్టములోని సెక్షన్ 507(ఎ) మొత్తం గాంవ్ సభ చట్టం 1957 లోని సెక్షన్ 507 ప్రకారం గ్రామీణ ప్రాంతంగా పరిగణించబడటం రద్దుగావించబడినప్పుడు కలిగే పర్యావసానలను ప్రస్తావిస్తుంది.

గాంవ్ సభ రద్దు అనంతర పర్యావసానాల అంశము మరియు సెక్షన్ 150 (3) లోని ఉప క్లాజ్ (ఇ) ప్రకారము, 1954 చట్టములోని నిబంధనలు వర్తిస్తాయని ప్రత్యేకంగా తెలుపుతున్నది.

10. 1954 చట్టము ఒక ప్రత్యేకమైన చట్టము, ఇది సెక్షన్ 1 (2) ప్రకారం భూ సంస్కరణలకు సంబంధించిన ప్రత్యేక చట్టము. ఇది మొత్తం ఢిల్లీ కేంద్రపాలిత ప్రాంతానికి విస్తరించిందని న్యాయవాది సమర్పించినారు. 1957 చట్టము పరిధిలోకి వచ్చే ప్రాంతము మినహాయించబడలేదు. ఇది సెక్షన్ 5 పరిధిలో నియమితకాల హోల్డర్లు మరియు భూమిధర్ హక్కులను సృష్టిస్తుంది మరియు అటువంటి హక్కులను వివిధ మార్గాల్లో పొందవచ్చు. మూడవ అధ్యాయం ప్రకారము, సెక్షన్ సి భూమి వినియోగదారుడికి సంబంధించినది మరియు సెక్షన్ డి భూమిధర్ ద్వారా భూమి బదిలీకి సంబంధించినది మరియు సెక్షన్ ఇ పంపిణీకి సంబంధించినది మరియు సెక్షన్ ఎఫ్ విభజనకు సంబంధించినది. అందువల్ల, 1954 చట్టము, అనేది భూమిధర్ మరియు ఇతర నియమితకాల హోల్డర్ల హక్కులకు సంబంధించిన ప్రత్యేకమైన కోడ్.

11. 1957 చట్టము సంబంధించినంతవరకు, ఇది ఢిల్లీ మునిసిపల్ కార్పొరేషన్ వ్యవహారాలకి సంబంధించిన చట్టము అని న్యాయవాది నివేదించినారు. ఈ ప్రాంతం యొక్క పట్టణీకరణ నోటిఫై చేయబడిన తరువాత ఢిల్లీ కేంద్రపాలిత ప్రాంతంలో భూమిధర్ నియమితకాలాన్ని నియంత్రించాలని ఉద్దేశించినట్లు సూచించడానికి 1957 చట్టములో ఏ నిబంధనా లేదు. 1957 చట్టము యొక్క ఉద్దేశ్యం నియమితకాల నిర్వహణను నియంత్రించడము కాదు కాబట్టి, ప్రస్తుతానికి అమలులో వున్న ఇతర చట్టాలను విస్మరించరాదని సెక్షన్ 502 ద్వారా తెలుపబడినది.

12. ఈ సారాంశంలో, 1954 చట్టము, 1957 చట్టము లోని సెక్షన్ 507 (ఎ) కింద పట్టణీకరణ గావించిన తర్వాత కూడా కొనసాగుతోందని, వివాదాస్పద తీర్పులో హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పు చట్టబద్ధంగా నిలవదని , ఈ కోర్టు వారి యొక్క జోక్యము అవసరమైనది అని న్యాయవాది వాదించినారు. తన వాదనకు మద్దతుగా, న్యాయవాది ***ఓం ప్రకాష్ అగర్వాల్ మరియు తదితరులు వర్సెస్ బతారా బెహెరా మరియు తదితరులు***[1] 999(3) ఎస్. సి. సి. 231 కేస్ లో ఈ కోర్ట్ ఇచ్చిన తీర్పును ఉదహరించినారు (రెఫర్ చేసినారు).

13. ***ఉమేద్ సింగ్ వర్సెస్ గవర్నమెంట్ ఆఫ్ ఎన్‌సిటి ఆఫ్ ఢిల్లీ మరియు ఇతరులు*** 1997 ఎస్‌సిసి ఆన్లైన్ డెల్ 842 కేసులో హైకోర్టు డివిజన్ బెంచ్ వ్యక్తం చేసిన మునుపటి అభిప్రాయాన్ని హైకోర్టు డివిజన్ బెంచ్ గమనించలేదని న్యాయవాది వాదించినారు. ఢిల్లీ గౌరవ హై కోర్ట్ యొక్క పూర్వపు డివిజన్ బెంచ్ కూడా 1957 చట్టము మరియు 1954 చట్టము యొక్క పథకాన్ని పరిశీలించి, చట్టము,

1957 లోని సెక్షన్ 507 (ఎ) కింద అధిసూచన జారీ చేసిన తరువాత కూడా, 1954 చట్టము కింద ఉన్న పార్టీల హక్కులను హరించకపోవచ్చును మరియు ఈ పరిస్థితులలో, ఈ కోర్టు తీర్పులో జోక్యం చేసుకోవలసిన అవసరము ఉన్నదని న్యాయవాది వాదించారు.

14. దీనికి విరుద్ధంగా, ప్రతివాదుల తరపు సీనియర్ న్యాయవాది శ్రీ వికాస్ సింగ్, ప్రతివాదులు నారాయణ్ సింగ్ మరియు సోమ్ దత్ రిజిస్టర్డ్ సేల్ డీడ్ తేది 04.05.1989 ద్వారా భూమిధర్ మామన్ సింగ్ నుండి వరుసగా 2 బిగాస్ 18 బిస్వాస్ మరియు 2 బిగాస్ కొనుగోలు చేశారని వాదించినారు. ఆస్తిపైన హక్కు, యాజమాన్యము హక్కులకు సంబంధించినంతవరకు, ఇది ప్రతివాదులకు అనుకూలముగా ఉన్నది. తేది 04.05.1989 నాటి రిజిస్టర్డ్ సేల్ డీడ్ ని తదుపరి అమ్మకపు లావాదేవీతో బాధపడిన వ్యక్తిగా ఎవరినైతే అప్పీలుదారులు ఆరోపించినారో ఆ భాయ్ రామ్ ఏనాడు సవాలు చేయ లేదు. ప్రతికూల స్వాధీనం యొక్క అప్పీలుదారులు పేర్కొనిన హక్కు కూడా బలహీనమైన హక్కు మరియు చట్టబద్ధంగా నిలువతగినది కాదు. ఈ విషయంలో, ప్రస్తుత అప్పీల్ పెండింగ్లో ఉన్నందున వారి ప్రమేయము మేరకు దాఖలు చేయబడిన సివిల్ దావా ఆచరణాత్మకంగా ప్రారంభించబడలేదు, ఎందుకనగా అప్పీలుదారులకు వివాదాస్పదమైన ఆస్తిపై హక్కు మరియు ఆసక్తి లేదు.

15. 1954 చట్టము మరియు 1957 చట్టము యొక్క పథకములను పరిశీలిస్తే, రెండింటినీ సమన్వయం చేస్తూ, రెండూ వేర్వేరు రంగాలలో నిర్వహించబడుతున్నాయని మరియు భూమిని పట్టణీకరించినట్లు ప్రకటించే సెక్షన్ 507 (ఎ) కింద అధిసూచన ప్రచురించబడిన తర్వాత, ఇది తక్షణ సందర్భంలో వివాదాస్పదంగా లేనందున, 1954 చట్టము కింద పెండింగ్లో ఉన్న మ్యుటేషన్ ప్రొసీడింగ్స్ నిలిపివేయబడినవి, ఎందుకంటే భూమి గ్రామీణ ప్రాంతము ఉనికిలో లేదు, అందువలన, 1957 చట్టము యొక్క సెక్షన్ 507 (ఎ) కింద అధిసూచన ప్రకటన తర్వాత అన్ని మ్యుటేషన్ ప్రొసీడింగ్స్ ఆగిపోయాయని నిర్ణయించడములో హైకోర్టు డివిజన్ బెంచ్ ఎటువంటి పొరపాటును చేయలేదని న్యాయవాది వాదించారు.

16. ఇది ఢిల్లీ ఉన్నత న్యాయస్థానము యొక్క స్థిర దృక్పధమని, వివాదాస్పద తీర్పుతో పాటు, 1957 చట్టం యొక్క సెక్షన్ 507(ఏ) ననుసరించి నోటిఫికేషన్ జారీ చేయడంలో ఇమిడి ఉన్న ప్రశ్నలు మరియు దాని ప్రభావాలను ఢిల్లీ ఉన్నత న్యాయస్థానము ఇంతకు ముందు ***శ్రీమతి ఇందు ఖురానా వర్సెస్ గ్రామ సభ మరియు ఇతరులు*** విషయములో 26.03.2010 నాటి తీర్పును ప్రస్తావించారు, 1954 చట్టము మరియు 1957 చట్టాలలోని కార్యాచరణ పథకాలను పరిశీలించినమీదట, 1957

చట్టాములోని సెక్షన్ 507(ఏ) ననుసరించి గ్రామీణ ప్రాంతాన్ని పట్టణీకరణ గావించిన పిమ్మట 1954 చట్టములోని నిబంధనలు వర్తించవని తీర్పునిచ్చిందని న్యాయవాది వాదించారు.

17. ఈ విషయాన్ని హైకోర్టు డివిజన్ బెంచ్ రెండు వేర్వేరు బెంచీలు పరిశీలించిన తరువాత, ఢిల్లీ హైకోర్టు తరువాతి తీర్పులలో దీనిని నిలకడగా అనుసరించిందని, 1954 చట్టము మరియు 1957 చట్టము బహిర్గతం చేసిన వివరణ పూర్తిగా విరుద్ధమైనది మరియు నిలువలేనిదని ఈ కోర్టు నిర్ధారణకు రాకపోతే, సాధారణంగా ఈ న్యాయస్థానము జోక్యం చేసుకోరాదని న్యాయవాది వాదించినారు.

18. ప్రస్తుత ప్రతివాదులకు సంబంధించినంతవరకు, తేదీ 04.05. 1989 నాటి రిజిస్టర్డ్ సేల్ డీడ్ మరియు తేదీ 31.05.1989 రోజున ఒక దశలో వారి పేరు మార్చిన తర్వాత, రిజిస్టర్డ్ సేల్ డీడ్, తేదీ 04.05.1989 ప్రకారం భూమిపై హక్కు, యాజమాన్యం కలిగి ఉన్నప్పటికి, ఈ పరిస్థితులలో, కనీసం అప్పీలుదారులకు భూమిని స్వాధీనం చేసుకోవడానికి చట్టపరమైన హక్కు లేదు. అయితే, ప్రతివాదుల తరపున దావా ధాఖలు చేసిన తర్వాత న్యాయ ప్రయోజనాల దృష్ట్యా అనేక కేసుల దాఖలును నివారించడానికి ప్రతివాదులకు అనుకూలంగా స్వాధీనము పునరుద్ధరించడము, అనే అంశాన్నీ ఈ కోర్టు పరిగనలోనికి తీసుకొవాలని న్యాయవాది వాదించారు.

19. మేము పార్టీల తరపున న్యాయవాదుల వాదనలను వారి సహాయముతో రికార్డులో అందుబాటులో ఉన్న అంశాలను పరిశీలించినము.

20. రికార్డులో నమోదైన వాస్తవ విషయాలపై పార్టీల మధ్య వివాదం లేదు. పరిశీలన కోసం లేవనెత్తిన చట్టపరమైన విషయము ఏమిటనగా, 1957 చట్టము క్రింద అధిసూచన జారీ చేస్తూ గ్రామీణ ప్రాంతాన్ని పట్టణీకరించిన తర్వాత, 1954 చట్టము నిబంధనల పై దాని కొనసాగింపు ప్రభావాము ఎంతవరకు ఉండగలదు.

21. ఈ న్యాయస్థానము ముందు లేవనెత్తిన విషయములను పరిశీలించడానికి చట్టాల యొక్క సంబంధిత నిబంధనల విహంగా వీక్షణ గావించాలనుకుంటున్నాము.

22. మధ్యవర్తుల జ్యోక్యము లేకుండా డిల్లీలో అమలులో ఉన్న కౌలు చట్టాల ఏకీకరణ మరియు దానికి సంబంధించిన ఇతర విషయాములను, దానికి సంబంధించిన నిబంధనలును రూపొందించడము అనే లక్ష్యము తో 1954 చట్టము చేయబడింది.

23. 1954 చట్టము యొక్క సెక్షన్ 1(2) ఢిల్లీ మొత్తము కేంద్రపాలిత ప్రాంతానికి విస్తరించినది, కానీ సెక్షన్ 1 (2) (ఎ) లో నోటిఫై చేయబడిన ప్రాంతాలకు వర్తించదు, అంటే తేదీ 01.11.1956 నాటికి ముందు సంబంధిత చట్టాల ప్రకారము మునిసిపాలిటీలో లేదా నోటిఫై చేయబడిన ప్రాంతంలో చేర్చబడిన ప్రాంతం.

24. 1954 చట్టము యొక్క ప్రభావం మరియు పరిధిని మేము గుర్తించే ముందు చట్టము యొక్క సంబంధిత నిబంధనలును గమనించడం సముచితము, అవి ఈ దిగువన తెలిపిన విధముగా ఉన్నాయి:-

"1. (I) ఈ చట్టము ఢిల్లీ భూ సంస్కరణల చట్టము, 1954 అని పిలువబడును.

(2) ఇది ఢిల్లీ కేంద్రపాలిత ప్రాంతం మొత్తానికి విస్తరించినది, కానీ ఈ దిగువ తెలిపిన దానికి వర్తించదు.

(ఎ) పంజాబ్ మునిసిపల్ చట్టము 1911 లోని నిబంధనల ప్రకారము మునిసిపాలిటీ లేదా నోటిఫైడ్ ఏరియాలో లేదా కంటోన్మెంట్ చట్టము, 1924 లోని నిబంధనల ప్రకారము కంటోన్మెంట్లో చేర్చబడే తేదీ 01.11.1956 నాటికి ముందు ఉన్న లేదా చేర్చగల ప్రాంతములు.

3. నిర్వచనాలు.- ఈ చట్టములో, సందర్భం లేకపోతే తప్ప –

(1) నుండి (4) ....

"(5) "ఢిల్లీ పట్టణం" అంటే ఢిల్లీ మునిసిపల్ కార్పొరేషన్ ఏర్పాటుకు ముందు ఢిల్లీ మునిసిపాలిటీ, సివిల్ స్టేషన్ నోటిఫైడ్ ఏరియా, పశ్చిమ ఢిల్లీ మునిసిపాలిటీ మరియు ఫోర్ట్ నోటిఫైడ్ ఏరియా పరిధిలో చేర్చబడిన ప్రాంతములు;

(6) నుండి (12) ....

(13) సెక్షన్ 23, 24 ల మినహా "భూమి" అనగా అంటే వ్యవసాయం, ఉద్యానవనానికి సంబంధించిన లేదా చేపల పెంపకం మరియు కోళ్ళ పెంపకంతో సహా పశుసంవర్ధకము కొరకు స్వాధీనంలో ఉన్న భూమి మరియు క్రింది భూములు –

(ఎ) దానికి ఆనుకుని ఉన్న భవనాలు,

(బి) గ్రామ అబాదిలు,
(సి) గ్రోవ్ ల్యాండ్,
(డి) గ్రామీణ పచ్చిక బయళ్ళు లేదా నీటితో నిండిన భూమి మరియు నది ఒడ్డున సింఘారాలు మరియు ఇతర ఉత్పత్తులు లేదా పండించడానికి ఉపయోగించబడుతున్న భూమి మరియు సాధారణ లేదా అప్పుడప్పుడు సాగుకు ఉపయోగించబడే భూమి,

కానీ ఇది చేర్చబడలేదు–

డిల్లీ పట్టణానికి పరిసర ప్రాంతాల బెల్టులలో భవనాలచే ఆక్రమించబడి, చీఫ్ కమిషనర్ అధికారిక గెజిట్లో ప్రకటన ద్వారా స్వాధీనం చేసుకున్నట్టుగా ప్రకటించిన భూమి,

150. (1) & (2) ....

(3) ఢిల్లీ మునిసిపల్ కార్పొరేషన్ చట్టం, 1957 లో నిర్వచించిన విధంగా గాంవ్ సభ ప్రాంతం మొత్తం గ్రామీణ ప్రాంతాల్లో చేర్చబడటం ఆగిపోతే, ఆ చట్టము సెక్షన్ 507 కింద అధిసూచన కారణంగా, ఆ ప్రాంతానికి ఏర్పాటు చేయబడిన గాంవ్ సభ రద్దు చేయబడును మరియు అటువంటి రద్దు జరిగిన తరువాత,–

(ఎ) అటువంటి విఘటనకు వెంటనే ముందు గాంవ్ సభలో నిహితమైన అన్ని చర, స్థిరాస్తులు మరియు గాంవ్ సభ ప్రాంత నిధిలో ఉన్న డబ్బులతో సహా దానిలో ఏ స్వభావం మరియు రకమైన అన్ని ఆసక్తులు, గాంవ్ సభ ఉపయోగించిన, అనుభవించిన లేదా కలిగి ఉన్న ఏ వివరణ యొక్క అన్ని హక్కులతో, కేంద్ర ప్రభుత్వంలో నిమిడి (కలిగి) ఉన్నవి;

(బి) అటువంటి విఘటనకు ముందు గాంవ్ సభ ద్వారా, దానితో లేదా దాని కోసం చేయాల్సిన అన్ని విధులు, బాధ్యతలు మరియు బాధ్యతలు, చేసిన అన్ని ఒప్పందాలు మరియు అన్ని విషయాలు మరియు పనులు కేంద్ర ప్రభుత్వంతో లేదా దాని కోసం చేయబడినవి లేదా చేయాల్సినవిగా పరిగణించబడినవి;

(సి) అటువంటి విఘటనకు ముందు గాంవ్ సభకు చెల్లించాల్సిన అన్ని రేట్లు, పన్నులు, ఫీజులు, అద్దెలు మరియు ఇతర భారములు ు కేంద్ర ప్రభుత్వానికి చెల్లించాల్సినవిగా పరిగణించడినవి;

(డి) గావ్ సభచే లేదా దానికి వ్యతిరేకంగా ఏర్పాటు చేయబడిన లేదా ఏర్పాటు చేయబడిన అన్ని దావాలు, ప్రాసిక్యూషన్లు మరియు ఇతర చట్టపరమైన చర్యలను భారత యూనియన్ ద్వారా లేదా దానికి వ్యతిరేకంగా కొనసాగించవచ్చు లేదా ప్రారంభించవచ్చు;

(ఇ) ఈ చట్టము యొక్క నిబంధనలు ు కేంద్ర ప్రభుత్వ క్లాజ్ (ఎ) భావించుట లేని అటువంటి గాంవ్ సభ ప్రాంతంభావించుటని భూములకు సంబంధించి వర్తిస్తాయి, ఆ విదముగా భావించుట గాంవ్ సభ మరియు గాంవ్ పంచాయతీకి సంబంధించిన సూచనలు కేంద్ర ప్రభుత్వానికి సంబంధించినవిగా భావించబడతాయి.

(ఎఫ్) సెక్షన్ 1 లోని సబ్ సెక్షన్ (2) నందలి క్లాజ్ (బ) లో ఏమున్నప్పటికినీ, కేంద్ర ప్రభుత్వానికి స్వాధీనం చేయబడిన భూముల నుంచి వ్యక్తులను ఎజెక్ట్ చేయడానికి, గావ్ సభ లేదా గ్రామ పంచాయతీని రిఫర్ చేయడమంటే కేంద్ర ప్రభుత్వాన్ని రిఫర్ చేయడమనే సవరణ చేయనంత వరకు, సెక్షన్లు 84, 85, 86ఏ మరియు 87 లలోని నిబంధనలు మరియు ఈ చట్టములోని మరి ఏ ఇతర నిబంధనలైనా క్లాజ్ (ఏ) ప్రకారం వర్తిస్తాయి.

(4) ఒక గాంవ్ సభ ప్రాంతంలో ఒక భాగం మాత్రమే పైన తెలిపిన విధముగా గ్రామీణ ప్రాంతాల్లోనుంచి తీసివేయబడితే , ఆ ప్రాంతానికి ఏర్పాటు చేయబడిన గాంవ్ సభ యొక్క అధికార పరిధి ఆ భాగానికి ఆగిపోతుంది మరియు అటువంటి సెసర్పై, సబ్ సెక్షన్ (3) లోని క్లాజ్ (ఎ) నుండి (ఎఫ్) లోని నిబంధనలు ు ఆ భాగానికి మాత్రమే గాంవ్ సభను ఏర్పాటు చేసి, రద్దు చేసినట్లుగా, ఆ భాగానికి వర్తిస్తాయి, ఇది చీఫ్ కమిషనర్ నిర్ణయము చేయటానికి అవసరమైన పరిణామ సంబందిత మరియు పర్యవసాన ఆదేశాలకు లోబడి ఉండాలి.

(5) ఒక గాంవ్ సభ ప్రాంతం యొక్క పరిమాణం పైన పేర్కొన్న విధంగా గ్రామీణ ప్రాంతాలలో దాని భాగాన్ని చేర్చడం ఆగిపోయిన ఫలితంగా తగ్గించబడితే మరియు గాంవ్ సభ ప్రాంతం యొక్క పరిమాణం ప్రత్యేక గాంవ్ సభ యొక్క అధికార పరిధిలో ఉండటానికి తగినంత పరిణామము కాదని చీఫ్ కమిషనర్ అభిప్రాయపడితే, అతను అధికారిక గెజిట్లో అధిసూచన ద్వారా, అటువంటి గాంవ్ సభ ప్రాంతం, అధిసూచనలో తెలిపిన రోజు నుండి, ప్రత్యేక గాంవ్ సభ ప్రాంతంగా ఉండదని ప్రకటించవచ్చు మరియు అక్కడ ఏర్పాటు చేసిన గాంవ్ సభ రద్దు చేయబడును మరియు ఆ ప్రాంతాన్ని ఒకటి లేదా అంతకంటే ఎక్కువ ప్రాంతాములలో గాంవ్ సభ ప్రాంతాములలో చేర్చాలని ఆదేశించవచ్చును మరియు ఆ తరువాత ఢిల్లీ పంచాయతీ రాజ్ చట్టము, 1954 (ఢిల్లీ చట్టము 3/1955) లోని సెక్షన్ 3 లోని నిబంధనలు వర్తించును."

25. పైన వివరించిన సంబంధిత నిబంధనలను కలిపి చదవడం వలన 1954 చట్టము స్పష్టముగా , 01.11.1956 రోజుకు ముందు మునిసిపాలిటీలో చేర్చబడే మొదటి సందర్భంలో నిర్వచించిన ప్రాంతాన్ని కవర్ చేయడము లేదని స్పష్టంగా తెలుపుతున్నది. సెక్షన్ 3 (13) కింద నిర్వచించబడిన 'భూమి', సెక్షన్ 23 మరియు 24 మినహా, వ్యవసాయం, ఉద్యానవనం లేదా మత్స్యపరిశ్రమ మరియు పౌల్ట్రీ ఫార్మింగుతో సహా పశుసంవర్ధకానికి సంబంధించిన ప్రయోజనం కోసం కలిగి ఉన్న లేదా ఆవర్తిత భూమి మరియు భూమిలో భాగమైన ఇతర వర్గాలను కూడా కలిగి ఉన్నది, అయితే ఇదే సమయంలో, ఇది ఢిల్లీ పట్టణానికి సమీపంలో ఉన్న బెల్టులు లేదా ప్రాంతములలో భవనం ఆవరించిన భూమిని కలిగి ఉండదు.

26. 'ఢిల్లీ మునిసిపల్ కార్పొరేషన్ స్థాపనకు ముందు ఢిల్లీ మునిసిపాలిటీ పరిధిలో చేర్చబడిన ప్రాంతాలను సెక్షన్ 3 (5) ద్వారా స్పష్టంగా నిర్వచించే చట్టము క్రింద, 'ఢిల్లీ పట్టణం' నిర్వచించబనది. ఢిల్లీ పట్టణానికి ప్రక్కనున్న భవనాల చేత ఆవరించబడిన భూమిని పూర్తిగా మినహాయించారు, ఇది ఢిల్లీ మునిసిపల్ కార్పొరేషన్ స్థాపనకు ముందు వర్తిస్తుంది మరియు చట్టము చాప్టర్ II/ 1954 క్రింద నియామితకాల హోల్డర్ కింద పార్టీల హక్కులను నిర్ణయించడము కొరకు ఉద్దేశించిన భూమి కాదు.

27. అదే సమయంలో, చట్టము సెక్షన్ 507 కింద ప్రకటన కారణముగా 1957 చట్టం లో నిర్వచించిన విధంగా గాంవ్ సభ ప్రాంతం గ్రామీణ ప్రాంతాల్లో చేర్చబడటం ఆగిపోతే, గాంవ్ సభ రద్దు చేయబడుతుందని లేదా పైన తెలిపిన విధముగా గాంవ్ సభ ప్రాంతంలో కొంత భాగం గ్రామీణ

ప్రాంతాల్లో చేర్చబడటం ఆగిపోతే, ఆ ప్రాంతానికి గాంవ్ సభ యొక్క అధికార పరిధి ఆ భాగానికి సంబంధించి ఆగిపోతుంది మరియు ఆ భాగం రద్దు చేయబడుతుంది లేదా ఆ మేరకు, పైన పేర్కొన్న విధంగా గ్రామీణ ప్రాంతంలో చేర్చబడటం ఆగిపోయిన ఫలితంగా గాంవ్ సభ పరిమాణం తగ్గుతుందని సెక్షన్ 150 (3), (4) మరియు (5) చట్ట ప్రకారం సూచిస్తున్నాయి.

28. ఈ క్రింది విధముగా ఉన్న 1957 చట్టము యొక్క నిబంధనలను పరిశీలిద్దాం-

> “2(52) ""గ్రామీణ ప్రాంతాలు" అనగా కార్పొరేషన్ ఏర్పాటుకు ముందు పంజాబ్ జిల్లా మండలిల చట్టము, 1883 (1883లోని పంజాబ్ చట్టము 20) కింద స్థాపించబడిన ఢిల్లీ జిల్లా మండలి స్థానిక పరిమితుల్లో ఉన్న ఢిల్లీ ప్రాంతాలు, కానీ 507వ విభాగం క్రింద ఒక ప్రకటన చేత , ఇక్కడ నిర్వచించిన విధముగా గ్రామీణ ప్రాంతాల్లో చేర్చబడటం అనే ప్రక్రియలో నిలిచిపోయిన దాని భాగమును చేర్చకూడదు.
>
> 2(61) "పట్టణ ప్రాంతాలు” అనగా గ్రామీణ ప్రాంతాలు కాని ఢిల్లీ ప్రాంతములు అని అర్థం.
>
> 502. ఇతర చట్టములను నిర్లక్ష్యం చేయరాదు – ఈ చట్టములో అందించినవాటి మినహా, ఈ చట్టములో ఉన్న ఏదీ ప్రస్తుతానికి అమలులో ఉన్న ఏదైనా చట్టాన్ని కార్పొరేషన్ లేదా ఏదైనా ఇతర మున్సిపల్ ఉద్యోగి విస్మరించడానికి అందించిన అధికారంగా పరిగణించరాదు.
>
> 507. గ్రామీణ ప్రాంతాలకు సంబంధించి ప్రత్యేక నిబంధనలు.—— ఈ చట్టం యొక్క పైన తెలిపిన నిబంధనలయందు ఏమున్నప్పటికీ, –
>
> (ఎ) ప్రభుత్వం యొక్క ముందస్తు ఆమోదంతో ఒక కార్పొరేషన్, అధికారిక గెజిట్లో ప్రకటన ద్వారా, గ్రామీణ ప్రాంతాలలో ఏదైనా భాగం దానిలో చేర్చబడదు అని ప్రకటించవచ్చును మరియు అటువంటి ప్రకటన జారీ చేసిన తరువాత ఆ భాగము పట్టణ ప్రాంతములో కలుప బడిన భాగముగా వుండగలదు;
>
> (బి) ప్రభుత్వం యొక్క ముందస్తు ఆమోదంతో ఒక కార్పొరేషన్, అధికారిక గెజిట్లో ప్రకటన ద్వారా,–
>
> (i) తనకు సరైనది అనిపించినట్లుగా గ్రామీణ ప్రాంతములను లేదా ఏదైనా కొంత భాగమును ఈ చట్టము యొక్క నిబంధనల నుండి మినహాయించవచ్చును,

(ii) గ్రామీణ ప్రాంతాల్లో లేదా దానిలోని ఏదైనా భాగంలో పట్టణ ప్రాంతాల్లో విధించే పన్నులు, రేట్లు, ఫీజులు మరియు ఇతర భారములు కంటే తక్కువ రేట్లకు పన్నులు, రేట్లు, ఫీజులు మరియు ఇతర భారములును విధించడం లేదా అటువంటి ప్రాంతములకు లేదా కొంత భాగమునకు అటువంటి పన్ను, రేటు, ఫీజు లేదా ఇతర భారముల నుండి మినహాయింపు ఇవ్వడము.''

(సి) ఒక కార్పొరేషన్ ఒక గ్రామ సభకు చెల్లించాల్సినవి–

(i) గ్రామ సభ ప్రాంతంలో ఆ పన్ను విధించిన సందర్భంలో, వృత్తి, వర్తకాలు, ఆజీవికలు మరియు ఉద్యోగాలపై పన్ను ద్వారా వచ్చే రాబడికి సమానమైన మొత్తాన్ని, మరియు

(ii) ఆ ప్రాంతంలోని భూములు మరియు భవనాలపై ఆస్తి పన్నుల ద్వారా వచ్చే రాబడిలో కొంత ప్రాంతమునకు సమానమైన మొత్తాన్ని, అటువంటి రాబడి నుండి వసూలు చేయడానికి చేసిన ఖర్చును తీసివేసిన తరువాత, కార్పొరేషన్ ఎప్పటికప్పుడు తీసుకున్న నిర్ణయానుసారం.

29. 1957 చట్టము ప్రధానంగా ఢిల్లీ మునిసిపల్ కార్పొరేషన్ పరిపాలన నిర్వహించడానికి, వివిధ సంస్థలు, స్థానిక అధికారములను ఏకీకృతం చేయడానికి, మునిసిపల్ వ్యవహారములు చూసుకోవడానికి, మరియు మెరుగైన పరిపాలన అందించటము కోసము కేంద్రీకరించడానికి, అధికారులు మరియు ప్రజలు వికేంద్రిత సంస్థల వలన ఎదుర్కుంటున్న సమస్యలను అదిగమించడానికి రూపొందించ బడినది.

30. సెక్షన్ 2 (52) 'గ్రామీణ ప్రాంతాలను' నిర్వచిస్తుంది, ఇది కార్పొరేషన్ స్థాపనకు ముందు ఢిల్లీ జిల్లా మండలి యొక్క స్థానిక పరిమితుల పరిధిలోకి వచ్చే ఢిల్లీ ప్రాంతాన్ని గ్రామీణ ప్రాంతంగా పరిగణించాలని, అయితే సెక్షన్ 507 కింద ప్రకటన కారణంగా పట్టణీకరణకు గురైనట్లు ప్రకటించి, 'గ్రామీణ ప్రాంతాలు' అనే పదం కింద చేర్చబడటం మానివేసిన ప్రాంతాన్ని మినహాయించి, సెక్షన్ 2 (61) ప్రకారము 'పట్టణ ప్రాంతాలను' గ్రామీణ ప్రాంతాలు కాని ఢిల్లీ ప్రాంతాలుగా నిర్వచిస్తుంది.

31. దీనిని మరింత సరళీకృతం చేయడానికి, గ్రామీణ ప్రాంతాలకు సంబంధించి ప్రత్యేక నిబంధన అయిన సెక్షన్ 507 (ఎ) కింద అధికారాన్ని వినియోగించటానికి సమర్థ అధికారిక ప్రకటన జారీ చేసిన తర్వాత గ్రామీణ ప్రాంతాలు అందులో చేర్చబడవు మరియు ఆ తరువాత ప్రకటన ప్రకారం పట్టణ ప్రాంతములలో చేర్చబడతాయి మరియు పట్టణములో భాగంగా ఉంటాయి. సెక్షన్ 507 లోని

సబ్-క్లాజ్ (బి) మరియు (సి) 1957 చట్టము ప్రకారము ఆ పరిధిలోకి వచ్చే అటువంటి ప్రాంతాలకు పన్ను మినహాయింపు లేదా పన్నుల విధింపు అనే సహజ స్వభావంతో నిమిడి వుండును.

32. అదే సమయములో, అప్పీలుదారుల తరపున న్యాయవాది ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చిన సెక్షన్ 502, ఈ చట్టము (1957 చట్టము ) ప్రస్తుతానికి అమలులో ఉన్న ఏ చట్టాన్ని నిర్లక్ష్యం చేయడానికి అధికారం ఇస్తున్నదని భావించరాదని వాదించినారు మరియు సరైన కారణంతో, 1954 చట్టము శాసనము దాని పరిధిని, చట్టము 1957 నిబంధనల ద్వారా ఏ విధంగానూ విస్మరించకూడదు.

33. ఈ దశలో, ఢిల్లీ అభివృద్ధి చట్టము, 1957 (ఇకపై ఇది "డిడిఏ చట్టము" అని పిలువబడును) పరిశీలిస్తే, అది గ్రామీణ లేదా పట్టణ భూమి అనే అంతరాలను ఎక్కడా ఎత్తిచూపడంలేదు. మంజూరైన ప్రణాళిక ప్రకారం ఢిల్లీ అభివృద్ధి మరియు తత్సంబంధిత లక్ష్యంతో డిడిఏ చట్టము, 1957 తేవబడినది. డిడిఏ చట్టము సెక్షన్ 2 (ఇ) కింద నిర్వచించిన విధంగా 'అభివృద్ధి' అనే పదాన్ని పరిగణనలోకి తీసుకుంటే, సెక్షన్ 12 కింద అభివృద్ధి ప్రాంతంగా ప్రకటించబడిన ప్రాంతము, అధికారిక గెజిట్ నందు ప్రచురించబడిన తరువాత, చట్టం యొక్క పరిధిలో అభివృద్ధి ప్రాంతంగా పరిగణించబడుతున్నది మరియు భూమి వినియోగం కోసం ఉద్దేశించబడిన కోడ్ అని స్పష్టంగా తెలిపుతున్నది. సెక్షన్ 2 (ఎల్) ప్రకారము 'భూమి' అనే వివరణ , 1894 భూసేకరణ చట్టమునకు సంబంధించినది.

34.1957 చట్టములోని సంబంధిత విభాగాలు దిగువన పొందుపరచబడ్డాయి-

> "2(ఇ) "అభివృద్ధి ప్రాంతం" అంటే సెక్షన్ 12 లోని సబ్ సెక్షన్ (1) క్రింద అభివృద్ధి ప్రాంతంగా ప్రకటించబడిన ఏదైనా ప్రాంతము;
>
> 2(ఎల్) "భూమి" వివరణ భూ సేకరణ చట్టములోని సెక్షన్ 3 లో దానికి ఇచ్చిన నిర్వచనం ప్రకారం ఉంటుంది.
>
> 12. అభివృద్ధి ప్రాంతాల ప్రకటన మరియు ఆ మరియు ఇతర ప్రాంతాలలో భూమి అభివృద్ధి.—
>
> (1) ఈ చట్టము అమలైన వెంటనే, కేంద్ర ప్రభుత్వం, అధికారిక గెజిట్లో ప్రకటన ద్వారా, ఈ చట్టము యొక్క ప్రయోజనాల కోసం ఢిల్లీలోని ఏదైనా ప్రాంతాన్ని అభివృద్ధి ప్రాంతంగా ప్రకటించవచ్చును.

కేంద్ర ప్రభుత్వము సంబంధిత అధికారి మరియు ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ కి ముప్పై రోజులు లేదా కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన సమయంలో వారి అభిప్రాయ సేకరణ కోరుతూ అటువంటి ప్రకటన కొరకు ప్రతిపాదన పంపితే తప్ప అలాంటి ప్రకటన చేయరాదు.

(2) ఈ చట్టములో తెలిపిన విధముగా మినహా, అభివృద్ధి కాని ఏ ప్రాంతంలోనైనా అధికారికంగా భూమిని అభివృద్ధిని చేపట్టరాదు.

(3) ఈ చట్టము అమలైన తరువాత, ఏ వ్యక్తి లేదా సంస్థ (ప్రభుత్వ శాఖతో సహా) ద్వారా ఏ ప్రాంతంలోనైనా భూమిని అభివృద్ధి చేపట్టరాదు.

(i) ఆ ప్రాంతం అభివృద్ధి ప్రాంతం అయితే, ఈ చట్టం యొక్క నిబంధనలకు అనుగుణంగా అథారిటీ నుండి అటువంటి అభివృద్ధికి లిఖితపూర్వక అనుమతిని పొందవలెను;

(ii) ఆ ప్రాంతం అభివృద్ధి ప్రాంతం కాకుండా వేరే ఇతర ప్రాంతం అయితే, అటువంటి అభివృద్ధి కోసం సంబంధిత స్థానిక అధికారం లేదా ఈ తరపున అధికారం పొందిన ఏ అధికారి లేదా సంస్థ నుండి లిఖితపూర్వకంగా ఆమోదం లేదా అనుమతి పొందినట్లయితే, అటువంటి అధికారం నిర్వహించే శాసనము ద్వారా లేదా శాసనము ద్వారా చేసిన నిబంధనలకు అనుగుణంగా లేదా అటువంటి నిబంధనలు చేయబడే వరకు, అనుమతికి సంబంధించిన నిబంధనలు చేయబడేవరకు అనుమతి సంబందించిన విషయములు ఢిల్లీ (భవన కార్యకలాపాల నియంత్రణ) చట్టము, 1955 (53/1955) ద్వారా చేసిన అభివృద్ధి, మరియు ఈ చట్టము అమలు కావటానికి ముందు అమలు లోవున్న విషయము. అయితే, సంబంధిత స్థానిక అధికార యంత్రాంగం (సెక్షన్ 53ఏ నిబంధనలకు లోబడి) అటువంటి ప్రాంతానికి ఆ నిబంధనలను సవరణచేయవచ్చు .

(4) ఏ ప్రాంతంలోనైనా ఏ ప్రణాళిక అమలులోనికి వచ్చిన తరువాత, అటువంటి అభివృద్ధి కూడా అటువంటి ప్రణాళికలకు అనుగుణంగా ఉంటే తప్ప, ఆ ప్రాంతంలో ఎటువంటి అభివృద్ధి చేపట్టబడరాదు లేదా అమలు చేయరాదు.

(5) సబ్ సెక్షన్ 3 మరియు 4 (ఉపభాగాలలో) ఏదిఉనప్పటికీ, ఈ చట్టము అమలు చేయటానికి ముందు ఏదైనా ప్రభుత్వ విభాగం లేదా ఏదైనా స్థానిక సంస్థ ప్రారంభించిన ఏదైనా భూమిని అభివృద్ధి చేయుటకు పైన తెలిపిన సెక్షన్స్ పాటించకుండా పూర్తిచేయవచ్చును."

35. డిడిఎ చట్టానికి సంబంధించినంతవరకు, సెక్షన్ 7 కింద నోటిఫై చేయబడిన మంజూరు చేయబడిన మాస్టర్ ప్లాన్ మరియు జోనల్ డెవలప్మెంట్ ప్లాన్ ప్రకారం అది గ్రామీణ ప్రాంతమా లేదా పట్టణీకరణ జరిగిన ప్రాంతమా అనే తేడా లేకుండా , ఢిల్లీ అభివృద్ధి ప్రయోజనం మరియు దానికి సహాయక విషయాల కోసం మాత్రమే, 1954 చట్టం మరియు 1957 చట్టం లోని నిబంధనల పరిధిలోకి వచ్చే వివిధ ప్రయోజనాల కోసం కాదు.

36. చట్టము, 1954 మరియు చట్టము 1957 లోని నిబంధనలును సమన్వయం చేసిన తరువాత 1957 చట్టములోని సెక్షన్ 507 (ఎ) ప్రకారము అధికారాన్ని వినియోగించుకుని ప్రకటన ప్రచురించబడిన తర్వాత, 1954 చట్టములోని నిబంధనలు వర్తించవని మేము భావిస్తున్నాము. అందువల్ల, 1954 చట్టము కింద పెండింగ్లో ఉన్న కార్యకలాపాలు చెల్లనివిగా గుర్తింపబడును మరియు వాటి చట్టపరమైన ప్రాముఖ్యతను కోల్పోతాయి.

37. హైకోర్టు డివిజన్ బెంచ్ తేదీ 22.11.2012 నాడు ఇచ్చిన సవాలు చేయబడిన తీర్పులో ఉదహరించిన కేసు ***శ్రీమతి ఇందూ ఖురానా*** (పైన తెలిపిన ) కేసు లో హైకోర్టు డివిజన్ బెంచ్ వ్యక్తం చేసిన అభిప్రాయాన్ని మేము ఆమోదించుచున్నాము.

38. అప్పీలుదారుల తరపున న్యాయవాది ఆధారపడిన ***ఓం ప్రకాష్ అగర్వాల్ మరియు ఇతరులు*** (పైన పేర్కొన్న) కేసు తీర్పుకి సంబంధించినంతవరకు , మొదటగా, 1957 చట్టము లోని సెక్షన్ 507 (ఎ) క్రింద ఈ కేసులో ప్రచురించినట్లుగా భూమిని పట్టణీకరించినట్లు ప్రకటన లేదు మరియు న్యాయవాది లేవనెత్తిన అభ్యంతరం ఒరిస్సా భూ సంస్కరణల చట్టము, 1960 యొక్క పరిధిని సూచిస్తుంది మరియు ఒరిస్సా భూ సంస్కరణల చట్టము, 1960 లోని నిబంధనల ప్రకారం నగరం యొక్క మాస్టర్ ప్లాన్లో భాగమైన భూమికి సంస్కరణల చట్టము ఏదైనా వర్తిస్తుందా అనే ప్రశ్న ఉంది. ఆ సందర్భం లో, వ్యవసాయ లేదా ఇతర ప్రయోజనాలకు సంబంధించి సంస్కరణల చట్టము, దాని నిబంధనలు ఎంతమేర వర్తిస్తాయనే విషయము పైన ఈ కోర్టు పరిశీలనలు చేసినది. ఈ కోర్టు సచేతనాత్మక పరిశీలన ప్రకారం ఒరిస్సా ల్యాండ్ రిఫార్మ్స్ చట్టము 1960 లోని సెక్షన్ 73 (సి) పరిధి మరియు పరిధిలో పట్టణీకరణ కోసం కేటాయించిన కేసులో ఎటువంటి ఆధికారిక విషయము ప్రచురించబడలేదు, మా దృష్టిలో, ఇది అప్పీలుదారులకు ఎటువంటి సహాయం కలుగజేయదు.

39. సవాలు చేయబడిన తీర్పు విషయంలో డివిజన్ బెంచ్ పరిశీలించని ఢిల్లీ హైకోర్టు డివిజన్ బెంచ్ యొక్క ***ఉమేద్ సింగ్*** (పైన పేర్కొన్న ) కేసులో పూర్వపు తీర్పు నందు వివరించిన సమర్పణకు సంబంధించినంతవరకు, సూత్రప్రాయంగా, ఉమేద్ సింగ్ (పైన తెలిపిన) కేసులో హైకోర్టు వ్యక్తం

చేసిన అభిప్రాయంతో మేము ఏకీభవించటము లేదు, అదే సమయంలో, ఈ కేసు తేదీ 08.09.1993 రోజున జారీ చేసిన ఏకీకరణ ప్రకటనకు సంబంధించినదని మరియు ఏకీకరణ మరియు విభజన నిరోధక చట్టము, 1948 యొక్క ప్రభావం ఏమిటో మేము పరిశీలించాలనుకుంటున్నాము, ఆ సూచనలో, హైకోర్టు 1957 చట్టము యొక్క పరిధిని పరిశీలించినది.

40. మేము ముగించే ముందు, ప్రతివాదులు రిజిస్టర్డ్ సేల్ డీడ్ తేదీ 04.05.1989 ద్వారా మామన్ సింగ్ (నమోదైన భూమిధర్) నుండి భూమిని కొనుగోలు చేశారని మరియు ఒకానొక సమయములో తేదీ 31.05.1989 నాడు వారి పేర్లతో మ్యుటేషన్ (పేరు మార్పిడి ) కూడా జరిగినది. తరువాత, ఆస్తి స్వాధీనం కొరకు వారు 1990 లో సివిల్ దావా దాఖలు చేయవలిసివచ్చినది.

41. కొన్ని రౌండ్ల కేసుల తరువాత, ఫైనాన్షియల్ కమిషనర్ తేదీ 10.02.1995 నాటి ఉత్తరువుల ద్వారా మ్యుటేషన్ ఆర్డరును పక్కనపెట్టినారు, ఈ విషయం తరువాత ఢిల్లీ హైకోర్టు డివిజన్ బెంచ్ వద్దకు వెళ్లినది, మరియు తేదీ 22.11.2012 నాటి తీర్పు ద్వారా, చట్టము, 1957 లోని సెక్షన్ 507 (ఎ) కింద ప్రకటన జారీ చేయడం ద్వారా గ్రామీణ ప్రాంతం పట్టణీకరణ చేయబడిన తర్వాత, అది 1954 చట్టము యొక్క నిబంధనలు ద్వారా పాలించబడదని తీర్పు ఇచ్చినది.

42. ఈ న్యాయస్థానాన్ని ఒప్పించిన విషయం ఏమిటి అనగా , తేదీ 22.11.2012 నాటి హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పును సమర్థించిన తరువాత కూడా, రిజిస్టర్డ్ సేల్ డీడ్ ను తేదీ 04.05.1989 ద్వారా మామన్ సింగ్ (భూమిధర్) వారికి అనుకూలముగా అమలు చేసినప్పటికీ, భూమి ఇప్పటికీ వారి స్వాధీనములో లేదు. మరియు అప్పీలుదారుల కౌంటర్ (రక్షణ) ఏమిటి అనగా , వారు ప్రతికూల స్వాధీనము ద్వారా సబ్జెక్ట్ భూమిని స్వాధీనం చేసుకున్నారు. అదే సమయంలో, తేదీ 04.05.1989 నాటి రిజిస్టర్డ్ సేల్ డీడ్ ప్రకారము ప్రతివాదులకు అనుకూలముగా మామన్ సింగ్ (భూమిధర్) అమలు చేయబడినదని కూడా ఈ కోర్టు నమోదు నమోదుచేయవచ్చును మరియు ఇది సవాలు చేయని అంశము. మరియు అటువంటి కేసు చట్టబద్ధమైన న్యాయస్థానములో పెండింగులో లేదు.

43. ఈ సమయంలో, గత 32 సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న భూమిని స్వాధీనం చేసుకొనుటకు ప్రతివాదుల సూచన మేరకు దాఖలు చేసిన సివిల్ దావా ఇంకా తన ప్రక్రియను ప్రారంభించలేదని ఇది మనకు గుర్తు చేస్తున్నది మరియు ఇది వివాదాస్పదంగా హక్కుదారు ఇప్పటికీ ఆస్తిని పొందలేదని, ఇది అన్యాయామని పిలువబడుతుంది.

44. ఈ కేసు లో ఉన్న వాస్తవాలు మరియు పరిస్థితులలో, రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 ప్రకారం మా అధికారాన్ని వినియోగించుకుని, పార్టీలకు పూర్తి న్యాయము అంద చేయడానికి, ఈ ఉత్తర్వులు ఆమోదించిన (వెలువడిన) తేదీ నుండి రెండు నెలల వ్యవధిలో ప్రతివాదులకు అన్ని చిక్కుల నుండి విముక్తి పొందిన భూమిని భౌతికంగా స్వాధీనం చేయాలని మేము అప్పీలుదారులను ఆదేశిస్తున్నాము. అప్పీలుదారులు నిర్ణీత వ్యవధిలో స్వాధీనం చేయడంలో విఫలమైతే, ప్రతివాదులు సంబంధిత అధికార పరిధిలోని జ్యుడీషియల్ మేజిస్ట్రేటుకు దరఖాస్తు చేసుకోనవచ్చును మరియు స్థానిక సంస్థల సహాయముతో అవసరమైన ఉత్తర్వులను పొందిన తరువాత, ఆ భూమిని స్వాధీనం చేసుకోవడానికి ముందుకు సాగవచ్చును. తేదీ 04.05. 1989 నాడు మామన్ సింగ్ (భూమిధర్) చేత సంబంధిత ప్రతివాదుల పేర్లతో అమలు చేయబడిన రిజిస్టర్డ్ సేల్ డీడ్ ప్రకారము స్వాధీనము చేసుకొనవచ్చునని చెప్పనవసరం లేదు.

45. పైన తెలిపిన వివరములతో పెండింగులో ఉన్న సివిల్ దావా పరిష్కరించబడినది.

46. ఈ అప్పీలు లో మాకు ఎటువంటి ఆధారం కనిపించదు. పైన తెలిపిన పరిశీలనలతో ఈ అప్పీలు కొట్టివేయబడినది.

47. ఏవైనా దరఖాస్తులు పెండింగులో ఉంటే అవి పరిష్కరించనట్లుగా బావించడమైనది.

**న్యాయమూర్తి.**

**(అజయ్ రస్తోగి)**

**న్యాయమూర్తి..**

**(సి. టి. రవికుమార్)**

**న్యాయమూర్తి..**

**(బెలా ఎమ్. త్రివేది)**

**న్యూ డిల్లీ;**

**మార్చి 14, 2023**